
# ఇక్కడ ఏడుపు నిషిద్ధం

ముదిగొండ శివకౌముదీదేవి

"అమ్మ నిద్రపోతోందా - పిలిస్తే పలకడం లేదు'' అని అనుమానం వచ్చింది లలితకి. పాలు తాగుతుందేమో అని అడుగుదామని ప్రయత్నం.

దగ్గరగా వెళ్ళి చూసింది లలిత.

విశాలమ్మ నిద్రపోతున్నట్టే వుంది. జబ్బుతో ముడతలు పడిన ముఖం. వయసుకు మించి మీదపడిన ముసలితనం. అనారోగ్యంతో లొట్టలు పడిన కళ్ళు. ఈడ్చుకుపోయిన చెంపలు. కళ్ళ క్రింద గుంటలు. నల్లటి వలయాలు. తెల్లటి జుట్టు తైల సంస్కారం లేక వేళ్ళాడబడిపోయింది. ఎండుకుపోయిన గుండెలు. సన్నబడిపోయిన కాళ్ళు, చేతులు. నారింజ రంగు కాటన్ చీర ఒంటి మీద నుంచి వేళ్ళాడుతోంది.



''అమ్మా'' మళ్ళీ పిలిచింది లలిత.

విశాలమ్మ పలకలేదు.

లలితకేదో అనుమానం వచ్చింది. ముక్కు దగ్గర వేలుంచి చూసింది. 'శ్వాస ఆడుతోందా' - అని. లేదు.

గుండెమీద తల వుంచి విన్నది. గుండె కొట్టుకోవడం లేదు. అమ్మ చనిపోయింది. లలితకి కాళ్ళూ, చేతులూ ఆడలేదు.



''నాన్నా - అన్నయ్యా'' అంటూ కేకలు పెట్టింది. వంటగదిలో దేవుడి ముందు పూజలో వున్న లలిత తండ్రి చంద్రశేఖరం, వీధి గదిలో పేపరు చదువుతున్న అన్నయ్య నాగరాజు గబగబా మధ్యగదిలోకి వచ్చారు.



''అమ్మ మాట్లాడటం లేదు'' అన్నది లలిత దుఃఖంతో వణుకుతున్న కంఠస్వరంతో.

నాగరాజు తల్లి పడుకున్న బొంత మీద కూర్చుని గుండె కొట్టుకోవడం లేదని, నాడి కొట్టుకోవడం లేదని నిర్ధారించాడు.

విశాలమ్మ చనిపోయింది.

ఒకక్కయ్య గుంటూరు నుంచీ, ఇంకో అక్కయ్య హైదరాబాద్ నుంచీ రావాలి. ఇప్పుడు ఫోన్ చేస్తే సాయంత్రానికి రావచ్చు. గుంటూరులో వున్న అక్కయ్య గంటా, రెండు గంటల్లో వచ్చినా, హైదరాబాద్‌లో వున్న అక్కయ్య రావడానికి ఆరేడు గంటలు పడుతుంది. అంటే సాయంత్రం దాకా ఆగాలి. ఈ విజయవాడ మహాపట్టణంలో ఇల్లుగలవాళ్ళు అద్దెకున్న వారికి చాలా ఆంక్షలు పెడతారు. ఎవరైనా చనిపోయారంటే ఇంట్లోకి శవాన్ని తేనివ్వరు. ఇంట్లోనే చనిపోతే తక్షణమే శవాన్ని బయటపెట్టాల్సిందే.

ఏమిటి చెయ్యడం? పక్క వాటాలోనే ఇంటివాళ్ళు ఉంటారు. అసలే ఇంటావిడకి పూజలు, పునస్కారాలు. ఇంటాయనికి చాదస్తం.

బయట చూస్తే వైశాఖ మాసపు ఎండ మండిపోతోంది - ఉదయం పదింటికే.

విజయవాడ ఎండలు - ఇంక చెప్పేదేముంది?

నాగరాజుకి ఏం చెయ్యాలో పాలుపోవడం లేదు. లలితకీనూ. చంద్రశేఖరంగారు పై కండువాలో ముఖం దాచుకుని రోదిస్తున్నారు - నిశ్శబ్దంగా.

చేతిలో పాతిక రూపాయలకన్నా లేవు. నెల ప్రారంభమే అయినా ఇంకా జీతం రాలేదు. ఒక ప్రైవేటు కంపెనీలో ఎకౌంట్స్ చూస్తాడు నాగరాజు.

ఇప్పుడు శవాన్ని వీధిలో పెట్టాలంటే ఎండ. షామియానా వేయాలంటే అదో ఖర్చు. అసలే డబ్బు లేదు. చుట్టాలందరికీ కబురు చేయడం, వాళ్ళంతా రావడం - కుర్చీలు తెప్పించాలి. కాఫీలు సరేసరి. పాలు లేవు. ఇప్పుడు అర్జంటుగా అప్పు కావాలి. ఎంత లేదన్నా ఒక రెండు, మూడు వేలు. ఆ శవాన్ని అవతల పడేయాలిగా! నాగరాజు మనసు నిండా నిర్వేదం. అది దుఃఖాన్ని మించినది.

''లలితా'' మెల్లిగా పిలిచాడు చెల్లెల్ని.

కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ, తల్లి శవం పక్కన కూర్చున్న లలిత - ''ఏంటన్నయ్యా'' అన్నది. దగ్గరకు రమ్మని చేతితో సైగ చేశాడు నాగరాజు. దగ్గరగా వెళ్ళింది లలిత.

''అమ్మ చనిపోయిందని ఎవరికీ చెప్పకు. కనీసం సాయంత్రం వరకైనా'' అన్నాడు నాగరాజు.

''నేను అప్పుకోసం వెళ్తున్నాను పటేల్ దగ్గరికి. అక్కడ దొరక్కపోతే ఇంకెక్కడైనా ప్రయత్నించాలి. అలాగే అక్కయ్యలిద్దరికీ ఫోన్ చేసి వస్తాను''

## ప్రీతికి పెళ్ళి కళ

మెహబ్బతే సినిమా విడుదలైనపుడు ఎవరీ అమ్మాయి అని ప్రీతి జింగానియాని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. నిర్మాతలు ఆమె ఇంటిముందు క్యూ కట్టారు. ఒకేసారి 12 సినిమాల్లో నటించే అవకాశమొచ్చింది. తెలుగులో కూడా రెండు ఛాన్స్‌లొచ్చాయి. అయితే ఆమెని దురదృష్టం వెంటాడింది. అనారోగ్యం పాలైంది. ఆంటిబయాటిక్స్ ఎక్కువగా వాడడం వల్ల బరువు పెరగడం, అలర్జీ రావడం మొదలైంది. నిర్మాతలంతా అదృశ్యమైపోయారు. అయినా ప్రీతి ధైర్యం కోల్పోలేదు. కెరీర్‌కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. 'ఆవారా పాగల్ దివానా'లో అవకాశమొచ్చింది. మళ్లీ నిలదొక్కుకుంది. ఈ సినిమా షూటింగ్‌లో ప్రొడ్యూసర్ తమ్ముడు ముస్తాక్ నాడియాడ్‌వాలా పరిచయమయ్యాడు. అదికాస్త ప్రేమగా మారింది. త్వరలోనే పెళ్లి బాజాలు మోగుతాయి.

అన్నాడు నాగరాజు.

తండ్రి వైపు తిరిగి ''నాన్నా! పెద్దగా ఏడవ్వద్దు-'' అని హెచ్చరించి బట్టలు మార్చుకుని, సైకిల్ మీద బయటికి వెళ్ళాడు.

విశాలమ్మ గారికి అంతకుముందు పదేళ్ళుగా అనారోగ్యం. నాగరాజు చేసేది చిన్న కంపెనీలో ఎకౌంటెంట్ ఉద్యోగమే. నెలకి మూడు వేలు జీతం వచ్చే రోజుల నుంచీ ఎనిమిది వేలు తెచ్చుకుంటున్న ఈరోజుల వరకూ వేల రూపాయలు - దాదాపు లక్ష రూపాయలకి పైగా ఖర్చు చేసి తల్లికి ట్రీట్‌మెంట్ ఇప్పించాడు - ఈ పదేళ్ళుగా. ఆవిడకి షుగరు, బీపీ, కిడ్నీ జబ్బు. ఇవన్నీ వచ్చాయి. చివరికి ఈరోజుకి నిశ్శబ్దంగా ఆవిడ ప్రాణం పోయింది.

పోయినవాళ్ళు అదృష్టవంతులే అనుకోవాలి.

''లలితా'' మెల్లిగా పిలిచాడు చెల్లెల్ని.

కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ, తల్లి శవం పక్కన కూర్చున్న లలిత - ''ఏంటన్నయ్యా'' అన్నది. దగ్గరకు రమ్మని చేతితో సైగ చేశాడు నాగరాజు. దగ్గరగా వెళ్ళింది లలిత.

''అమ్మ చనిపోయిందని ఎవరికీ చెప్పకు. కనీసం సాయంత్రం వరకైనా'' అన్నాడు నాగరాజు.

''నేను అప్పుకోసం వెళ్తున్నాను పటేల్ దగ్గరికి. అక్కడ దొరక్కపోతే ఇంకెక్కడైనా ప్రయత్నించాలి. అలాగే అక్కయ్యలిద్దరికీ ఫోన్ చేసి వస్తాను'' అన్నాడు నాగరాజు.

తండ్రి వైపు తిరిగి ''నాన్నా! పెద్దగా ఏడవ్వద్దు-'' అని హెచ్చరించి బట్టలు మార్చుకుని, సైకిల్ మీద బయటికి వెళ్ళాడు.

వాళ్ళకి కర్మకాండలు చేయటానికి బ్రతికున్న వాళ్ళు - డబ్బుంటే ఇష్టం లేనివాళ్ళు - ఇష్టమున్నా డబ్బు లేనివాళ్ళు - ఇబ్బందులు పడుతూంటారు.

పదకొండవుతోంది. పెరట్లో జామచెట్టు మీద ఏదో పక్షి కూత పెడుతోంది. వీధిలో కూరగాయలమ్మాయి అరుస్తోంది బెండకాయలు, బీరకాయలు, దోసకాయలంటూ.

ప్రక్కవాటాలో ఇంటావిడ సుగుణమ్మ గారు ''లలితా కూరగాయలమ్మాయి కేక పెడ్తోంది వినపడలేదా'' అని అరిచింది. అంతేకాకుండా పెరట్లోంచి వంటింట్లోకి వచ్చేసింది కూడా.

''ఎలా వుంది అమ్మగారికీ?'' అంటూ.

లలిత గుండెల్లో రాయి పడింది - ఆవిడ మధ్య గదిలోకి వచ్చేస్తుందేమో అని.

వెంటనే అడ్డు తగిలింది. ఆవిడని వంటగదిలోనే ఆపుతూ ''బాగానే వుంది. అమ్మ పడుకుంది. నిద్రపోతోంది'' అన్నది - దుఃఖాన్ని గొంతులోనే గరళంలా మింగేసి.

''కూరలమ్మాయి వచ్చింది తీసుకోవా?'' అన్నది ఇంటావిడ.

''ఆ... కూరలు... కూరలున్నాయి'' అన్నది లలిత కంగారుగా.

కూరల బుట్టలో ఉల్లిపాయలు, కొత్తిమీర తప్ప మరేమీ లేవు. ఎదురుగానే కనిపిస్తోంది ఖాళీగా.

''ఏవీ కూరలు? కూరల బుట్ట ఖాళీగానే ఉందిగా'' అన్నది ఇంటావిడ ఆరాగా దీర్ఘంతీస్తూ.

''అదీ... ఇప్పుడు చిల్లర లేదండీ'' అన్నది లలిత ఏంచెప్పాలో తోచక. ఇంట్లో శవాన్ని పెట్టుకుని కూరలు ఎలా కొనుక్కోవడం? ఆ సంగతి ఆవిడకి ఎలా చెప్పడం?

''అంతేనా. చిల్లర లేకపోతే నేనివ్వనూ?'' అంటూ ఇంటావిడ తమ వాటాలోకి వెళ్ళింది. అట్నుంచి వీధిలోకి వెళ్ళి కూరలమ్మాయికి డబ్బులు తనే ఇచ్చి కాసిని బెండకాయలు, కాసిని దోసకాయలు, మరికాసిని దొండకాయలు తెచ్చి ఇంట్లో ఇచ్చింది - ''నువ్వు తర్వాత ఇద్దువుగానిలే డబ్బులు'' అంటూ.

లలితకి అంత దుఃఖంలోనూ నవ్వొచ్చింది.

ఇంటావిడ అటువంటి మనిషి. ఆపేక్ష వచ్చినా, ఆగ్రహం వచ్చినా పట్టలేం. మాట్లాడకుండా కూరలు తెచ్చి వంటింట్లో పెట్టింది. తండ్రి ఉబ్బసం పేషెంటు, ప్రతి రెండు గంటలకీ కాస్త వేడి కాఫీ ఇస్తూ వుండాలి.

లలిత వంటింట్లోకి వెళ్ళి కాఫీ కలిపింది. ఆమెకి అదేమిటో అఘాయిత్యం చేస్తున్నట్లుంది కాఫీ చేస్తుంటే.

తండ్రికి కాఫీ ఇచ్చింది.

''నువ్వూ తాగమ్మా'' అన్నాడు తండ్రి.

లలిత కూడా పెరటి గుమ్మంలో కూర్చుని కాఫీ తాగింది. ఇంతలో పనిమనిషి నూకాలమ్మ వచ్చింది.

ఇల్లు ఊడుస్తానంది. ''ఇవ్వాళ్టికి వద్దులే నూకాలూ! గిన్నెలు తోమి వెళ్ళిపో'' అన్నది లలిత.

''నూకాలమ్మ ఊరుకోలేదు. ''ఎందుకమ్మ గోరూ!'' అంటూ దీర్ఘం తీసింది.

''ఊరికినేలే. ఇందాక నేనూడ్చాను'' అంటూ లలిత అబద్ధం కూడా చెప్పింది. నూకాలుకి ఇల్లూడ్చడం, రోజూ తల్లిని పలకరించడం అలవాటు. అది తల్లి ప్రాణం పోయినట్లు గమనిస్తే - వెంటనే వీధంతా టాంటాం చేస్తుంది.

నూకాలు పనిచేసుకుని వెళ్ళిపోయింది.

పెరట్లో చాలా చెట్లున్నాయి. కాకులు చెట్ల కొమ్మలపై అరుస్తున్నాయి. ఊర పిచ్చుకలు ఇంటావిడ చెరిగిన ధాన్యం గింజలు ఏరుకు తింటున్నాయి. ఇంటివాళ్ళు రేడియో పెట్టారు. మధ్యాహ్నం వార్తలు వస్తున్నాయి.



లలిత మౌనంగా దుఃఖిస్తూ పెరటి గుమ్మంలో కూర్చుంది.

''ఏం లలితా ఈ పూట వంట చెయ్యలా?'' అంటూ ఇంటాయన సూర్యనారాయణ గారు అడిగారు భోంచేసి చేయి కడుక్కుంటూ పెరట్లో.

''అదీ... ఇవాళ ఒకరోజు ఇంట్లో అంతా ఉపవాసం చేద్దామనుకుంటున్నాం'' అన్నది లలిత మరో అబద్ధం చెబుతూ.

''ఎందుకూ?'' ఆయన అడిగాడు.

''అది - అమ్మకి బాగాలేదని - త్వరగా కోలుకోవాలని- నేను, నాన్న, అన్నయ్య ముగ్గురం ఉపవాసం చేద్దామనుకున్నాం ఇవాళ'' అన్నది లలిత - అబద్ధాన్ని పటిష్టంగా నిర్మిస్తూ.

''మరి అమ్మగారికైనా ఏమైనా పెట్టలేదూ - అనారోగ్యం మనిషి'' అన్నాడాయన.

''ఆ! జావకాచి తాగించాను. అమ్మ పడుకుంది. నిద్రపోయింది'' అన్నది లలిత నమ్మకంగా. వాళ్ళమ్మ నిజంగా నిద్రపోతోందని తనూ నమ్ముతున్నట్లుగా - తనని తాను నమ్మించుకున్నట్లుగా.

ఇంటాయన లోపలికి వెళ్ళిపోయారు. మధ్యాహ్నం ఒంటిగంట దాటింది. అన్నయ్య వెళ్ళి రెండున్నర గంటలవుతోంది. వీధిలో రిక్షా చప్పుడవుతోంది. లలిత లేచి వీధిలోకి వచ్చి చూసింది. రిక్షాలోంచి పెద్దక్కయ్య ప్రసన్న దిగుతోంది. లలిత మూతిమీద వేలేసుకుని ''నిశ్శబ్దం'' అన్నట్లుగా చూపించింది. ప్రసన్న కంగారుగా చూస్తూ లోపలికి వచ్చింది. వీధి తలుపు మూసి లలిత రహస్యంగా అక్కయ్యకి చెప్పింది - తల్లి చనిపోయిందని, కానీ

## ధన్‌వంతుడు

''ఆహా! స్వల్ప వ్యవధిలో స్వయంకృషితో కోట్లు ఆర్జించినా మీలో ఆవంత కూడా మార్పులేదు. అప్పుడు ఎంతో ఇప్పుడూ అంతే. సేమ్ టు సేమ్'' అన్నాడు వొక పాతమిత్రుడు నియోరిచ్‌కి తారసపడి. అందుకా శ్రీమంతుడు ఒక్కసారి గాఢంగా వూపిరి పీల్చి - నాలో మార్పు లేకేం? మునుపు పొగరుమోతుతనం, యిప్పుడు నాది ఆత్మవిశ్వాసం. నేను లోగడ మొండిఘటాన్ని. ఇప్పుడు చిత్తశుద్ధికి, దృఢసంకల్పానికి నిర్వచనాన్ని. ఆనాడు జడ్డివెధవని. ఇప్పుడు మేధావి వర్గానికి ప్రతినిధిని. అప్పట్లో నా మాటలు పరమ బోరుగా ధ్వనించేవి. ఇప్పుడు నీలాంటి వాళ్ళందరికీ నా మాటలు సంగీత కచేరీలుగా వినిపిస్తున్నాయి అన్నాడు కొత్త భాగ్యవంతుడు.

## లుమినియస్ ఎయిర్‌కూలర్స్

మనం కొనే వస్తువులు సుఖాన్నివ్వడమే కాదు, అంతకుమించి ఇంటికి కూడా అందాన్నిస్తే వినియోగదారుడి ఆనందానికి హద్దే వుండదు. ఇలా త్రీ ఇన్ వన్ లాగా ఉపయోగపడే వస్తువుల ఉత్పత్తులు మార్కెట్లో ఇబ్బడి ముబ్బడిగా వస్తూండటంతో కస్టమర్లు వెచ్చించే డబ్బుకు సరైన ప్రతిఫలం దక్కుతోంది. ఇలాంటి వాటి గురించి చెప్పుకుంటూంటే 'లుమినియస్' ఎయిర్‌కూలర్‌లు కూడా కనిపించాయి. సమ్మర్ వచ్చిందంటే కూలర్‌ల కింద సేదదీరాలనుకునే వారికి ఇదో మంచి అవకాశం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ లుమినియస్ ఎయిర్ కూలర్‌లకు వాటర్ ప్యూరిఫైర్స్‌తో పాటు ఎమర్జన్సీ లైట్లను కూడా అమర్చడంతో ఈ కూలర్‌లు వినియోగదారుడికి మరింత చేరువవుతున్నాయి. దేశవ్యాప్తంగా అతిపెద్ద మార్కెట్ విస్తరణతో ప్రారంభమైన ఈ 'లుమినియస్ కూలర్'ల విషయంలో వినియోగదారుడికి ఎటువంటి ఇబ్బంది కలిగినా తామే బాధ్యులమని మేనేజింగ్ డైరెక్టర్ నవనీత్ కపూర్ భరోసా ఇస్తున్నారు. 2005 నాటికి టాప్ 3లో ఈ కంపెనీ కూడా ఒకటవుతుందని వారి నమ్మకం. సరికొత్త హంగులతో ముస్తాబైన ఈ కూలర్‌ల ధర 5250 నుంచి 6890 రూపాయల వరకూ వుంది.






## కంప్యూటర్ ఇన్వర్టర్‌లు

యుపిఎస్‌కు ఇన్‌సైడ్‌గా పనిచేసే ఈ ఇన్వర్టర్ల ఉపయోగం ఎక్కువే. వీటి ఉపయోగాన్ని దృష్టిలో ఉంచుకొని 'మైక్రోటెక్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్' వారు రూపొందించిన ఈ కంప్యూటర్ ఇన్వర్టర్లు కంప్యూటర్‌ల బ్యాకప్‌కు అదనపు సాకెట్‌గా పనిచేస్తుందని చెబుతున్నారు. పవర్ లేనప్పుడు సప్లయింగ్ బ్యాకప్‌గా పనిచేసే ఇవి ఇతర ఎలక్ట్రికల్ అప్లయన్సెస్‌కు, ట్యూబ్‌లైట్స్, ఫ్యాన్, టివీలకు కూడా ఉపయోగపడతాయి. దీనిలో వున్న ప్రత్యేకత ఏమిటంటే ఇది యుపిఎస్‌కు సంబంధం లేకుండానే సిస్టమ్‌ను వాడుకోవచ్చు. డిజిటల్ సౌలభ్యంతో రూపొందించబడిన ఈ కంప్యూటర్ ఇన్వర్టర్ 140-280 ఓల్ట్స్ వరకూ కంప్యూటర్ సిస్టమ్స్‌కు ఔట్‌పుట్‌గా పనిచేస్తాయి. వీటి ధర ఆరువేల రూపాయలకు లోపే.

బయటకు ఏడవకూడదని.

''అన్నయ్య ఫోన్ చేశాడు. కాని సీరియస్‌గా వుందన్నాడు'' అన్నది ప్రసన్నలక్ష్మి ఏడుపు ఆపుకుంటూ.



''అక్కాయ్! ఇప్పుడు ఏడ్చావంటే ఇంటివాళ్ళు వింటారు. వెంటనే శవాన్ని వీధిలో పెట్టమంటారు. ఈ ఇంటికి అరుగులు కూడా లేవు. వీధిలో సైడు కాలువ ప్రక్కన పడుకోపెట్టాల్సి వస్తుంది అమ్మని. ఎండ చూశావా ఎట్లా వుందో? గట్టిగా ఏడవకు'' అంటూ అక్కగారిని హెచ్చరించింది లలిత.

ప్రసన్నలక్ష్మి మధ్యగదిలోకి వచ్చి తల్లిని చూసి భోరుమంది - నిశ్శబ్దంగా. లలిత కూడా ఏడుస్తూనే కాఫీ కలిపింది అక్కయ్యకి. ఈలోగా వీధి తలుపు శబ్దమయింది.

ప్రసన్నలక్ష్మి లోపలికి వెళ్ళిపోయింది ఏడుపు ముఖం కనిపించకూడదని. లలిత కళ్ళు తుడుచుకుని తలుపు తీసింది. జగన్నాథం మావయ్య. వాళ్ళమ్మకి ఏదో దూరపు చుట్టం. చూసిపోదామని వచ్చాడు.

''అమ్మని లేపుతావా నిద్రపోతున్నట్టుంది'' అన్నాడు.

''వద్దులే మావయ్యా. ఇప్పుడు లేపినా లేవదు. నిద్రమాత్ర వేసుకుంది. రాత్రంతా నిద్ర లేదు'' అన్నది లలిత.

ఆయన కాసేపు కూర్చుని కాఫీ తాగి వెళ్ళిపోయాడు. పాలు అయిపోయాయి. లలిత వెళ్ళి కొట్లో పాల ప్యాకెట్టు తెచ్చింది.

ప్రసన్నలక్ష్మి సన్నసన్నగా సణుగుతోంది - ''ఇదేమిటే లలితా అమ్మ తల దగ్గర దీపం పెట్టలేదు. అగరొత్తులైనా వెలిగించలేదు. చీమలు కూడా వస్తున్నాయి'' అంటూ.

లలిత తల్లి శవం చుట్టూ వున్న చీమలు దులిపి గెమాక్సిన్ చల్లింది.

మధ్యాహ్నం మూడు దాటింది.

''లలితా, అక్కయ్యొచ్చినట్లుంది'' అన్నది ఇంటావిడ పెరట్లోంచి.

''అవునండీ, అమ్మని చూద్దామని వచ్చింది'' అన్నది లలిత.

''అమ్మ లేచిందా?'' అడిగింది ఇంటావిడ.

''ఇంకా లేదండీ'' అన్నది లలిత.

''అదేమిటమ్మాయ్. మూడు గంటలైంది పడుకుని'' అన్నది ఇంటావిడ.

''రాత్రి నిద్ర లేదండీ. అవస్థ పడుతోంది పడుకోవడానికి. అందుకని నిద్రపట్టడంకోసం టాబ్లెట్ వేసుకుని పడుకుంది'' అన్నది లలిత.

''అలాగా'' అన్నది ఇంటావిడ.

మూడున్నరకి పనిమనిషి మళ్ళీ వచ్చింది - మధ్యాహ్నం గిన్నెలు తోమడానికి. ''ఇవాళ అందరం ఉపవాసం నూకాలూ, గిన్నెలేం లేవు'' అన్నది లలిత.

మధ్యాహ్నం కాఫీలు కలుపుతుండగా నాగరాజు వచ్చాడు. ''చిన్నక్కయ్యకి ఫోన్ చేశాను హైద్రాబాద్‌కి. రైలుకే వస్తానంది'' అన్నాడు.

''ఊళ్ళో బంధువులకి?'' అన్నది లలిత.

''సాయంత్రం ఆరు దాటాక చెబుదాం'' అన్నాడు నాగరాజు.

''చిన్నక్కయ్య వచ్చేదాకా వుంచుదామా?'' అన్నది లలిత.

''ఉంచాలిగా'' అన్నాడు నాగరాజు. అతని ముఖం చూస్తే అంతకుముందు బాగా దుఃఖించినట్లు తెలుస్తోంది.

సాయంత్రమైంది. దాదాపు ఆరవుతుండగా ఊళ్ళో బంధువులెవరో వచ్చారు - నాగరాజు ఫోన్ చేస్తే. అందరూ ఘొల్లున ఏడుపు మొదలుపెట్టారు.

ఇంటావిడ విని వచ్చి చూసింది.

''అమ్మ పోయిందండీ'' అన్నది లలిత ఏడుస్తూ.

''అయ్యో. నేను మధ్యాహ్నమే అన్నాను - ఇంకా నిద్ర లేవలేదేమిటా అని. నువ్వే - ఆ నిద్ర పోతోందీ అన్నావు. నేను అనుమానిస్తూనే వున్నాను. ఇదిగో నాగరాజూ! ఏమీ అనుకోకు నాయనా. శవాన్ని ఇంట్లో ఉంచకూడదు. బయట బల్లో, మంచమో వేసి వీధిలో పెట్టేయండి. ఇంకా రావాల్సిన వాళ్ళున్నారుగా'' అన్నది ఇంటావిడ.

నాగరాజు, బంధువు కలిసి శవాన్ని వీధిలోకి మార్చారు. గేటు ప్రక్కనే వేసిన బల్లమీద పడుకోబెట్టారు. తల దగ్గర దీపం పెట్టారు. అగరొత్తులు వెలిగించారు. ఇంతలో చిన్నక్కయ్య శ్రీలక్ష్మి ఆటోరిక్షా దిగింది. ఇంకా ఊళ్ళో బంధువులు వచ్చారు.

పటేలు గారిచ్చిన అప్పు ధర్మమా అంటూ విశాలమ్మ గారి శవయాత్ర ఘనంగా సాగింది ఆపూట. విశాలమ్మ గారి శవయాత్ర వెళ్ళాకే అందరూ సాయంత్రం వంటలు మొదలెట్టారు ఆ వీధిలో - రాత్రి తొమ్మిదింటికి.

ఊళ్ళో బంధువులు ఇంట్లో వంట మొదలెట్టారు. లలిత ఉదయం నుంచీ మనసులో దాచుకున్న దుఃఖమంతా పొంగిపొరలుతుంటే మధ్యగదిలో తల్లి శవాన్ని తొలగించినచోట మిగిలిన ఖాళీని అర్థం చేసుకుంటూ - ఆవిడ చనిపోయిందన్న నిజాన్ని జీర్ణం చేసుకుంటూ - అంగీకరిస్తూ దుఃఖిస్తూ కూర్చుంది.

ఇంటావిడ ఓదారుస్తూ ''అమ్మాయ్! మరీ ఇట్లా చెబుతున్నాననుకోకు. కాని వేళా, పాళా లేకుండా ఇట్లా ఇంటినబడి ఏడవకూడదమ్మా. అరిష్టం. పోయిన వాళ్ళతో మనమూ పోతామా చెప్పు. లేచి స్నానం చేయి. కాస్త ఏదైనా తిను'' అన్నది.

ఇక్కడ ఏడుపు కూడా నిషిద్ధమే కాబోలు అనుకుంటూ లలిత లేచింది - తల్లి మరణంతో తాత్కాలికంగా ఆగిపోయిన జీవితాన్ని తిరిగి కదిలించడానికి. రేపటినుంచీ సంవత్సరీకాలు ముగిసేదాకా ఎన్నిసార్లు ఎన్ని కారణాలకి ఏడుపు ఆపుకోవాల్సి వస్తుందో - డబ్బు లేకా - అండ లేకా.

ఇప్పటికే ఇలా ఎంతమంది ఎన్ని కారణాలతో దుఃఖాన్ని అణచుకుంటున్నారో - వాయిదాలు వేసుకుంటున్నారో. ఆ మానవ సమూహాల దుఃఖం ముందు తన వైయక్తిక దుఃఖం ఎంత స్వల్పమైనది - అనుకుంటూ లలిత నిట్టూర్చింది. ★